క్లుప్తంగా

ఎమ్మెల్యే దొంతికి సన్మానం

చెన్నారావుపేట: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గుండాల మదన్‌కుమార్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మదన్‌కుమార్ మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో బుర్రి సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేశ్, మండల అధ్యక్షుడు ఒంటరి రాములు, శ్రీకాంత్, నగేశ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు సత్కారం



పర్వతగిరి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు శ్రీపాద సతీశ్ రాష్ట్ర సచివాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు నిఖిల్‌గౌడ్, దువ్వా అనిల్ కుమార్, శ్రీపాద ప్రణయ్, తదితరులున్నారు.

మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నల్లబెల్లి: రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్, ఉమెన్ వెల్ఫేర్ శాఖ మంత్రి సీతక్కను మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి మాలోత్ రమేశ్ పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్‌సింగ్, నాయకులు ఇంద్రారెడ్డి, జిల్లా మునేందర్, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



చెన్నారావుపేట: వరంగల్‌లోని గిర్మాజీపేట ప్రాంతంలోని ఆర్య బాలుర హైస్కూల్‌లో రామన్నబడికి చెందిన 1978–79 బ్యాచ్ పదో తరగతి పూర్వవిద్యార్థులు చెన్నారావుపేట మండల కేంద్రంలో మధుసుధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సమ్మేళనం సోమవారం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మండల అధ్యక్షుడు, మాజీ సొసైటీ చైర్మన్, సమితి అధ్యక్షుడు సాధు కొంరారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గేదెల మృతి

పెద్దవంగర: రోడ్డు ప్రమాదంలో రెండు గేదెలు మృత్యువాత పడిన ఘటన సోమవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై పిల్లల రాజు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం జలాల్‌పురం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి ఎల్లయ్యకు చెందిన రెండు గేదెలను యజమాని వ్యవసాయ క్షేత్రానికి మేత కోసం తీసుకెళ్లాడు. గేదెలు మేత మేసే క్రమంలో దారితప్పి పెద్దవంగర మండలంలోని మోత్యా తండాకు వైపుకు వచ్చాయి. సదరు గేదెలు తండా సమీపంలోని రోడ్డుపైకి రాగా గుర్తు తెలియని వాహనం గేదెలను ఢీకొట్టింది. తీవ్ర రక్తస్రావంతో గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. తనను ప్రభుత్వం ఆదుకోవాలని ఎల్లయ్య కోరుతున్నారు. ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



నర్సంపేట: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట : తిమ్మరాయిని పహాడ్ చర్చిలో..



నల్లబెల్లి : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నర్సంపేట: నర్సంపేట నియోజకవర్గంలో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను సోమవారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు దైవసందేశాన్ని అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పట్టణంలోని పలు చర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొని మాట్లాడారు. పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి: మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారుల సామూహిక గీతాలాపన, నృత్యాలు ఆకట్టుకున్నాయి. మత గురువులు, సంఘ కాపరులు క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. నల్లబెల్లి పరితోమ దేవాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. 'హేపీ క్రిస్మస్.. మెరీ క్రిస్మస్..' అంటూ క్రైస్తవులు సందడి చేశారు.

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని అన్ని గ్రామాల్లోని చిర్చల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేశారు. ముత్తోజిపేట చర్చిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బూర సుమన్‌గౌడ్ కేక్ కట్‌చేశారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాస్టర్ విజయ్‌పాల్, సౌందర్య (మేరీ), దినేశ్, సాంబయ్య, వెంకన్న, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి: మండలంలోని ఏనుగల్ బాప్టిస్టు చర్చిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చి కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. గోపనపల్లిలో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాల్లో తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, పాస్టర్లు ప్రభాకర్, ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ గోపనపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మేట్టపల్లి నాగార్జున్, నాయకులు గొల్లపల్లి రాములు, సలీం పాల్గొన్నారు.

సంగెం: మండలంలోని కుంటపల్లిలోని ప్రేమ్ స్వరూప్ మినిస్ట్రీస్‌లో బొజ్జ సురేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయగా ఎంపీపీ కళావతి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుండేటి బాబు, కుంటపల్లి సర్పంచ్ కావటి వెంకటయ్య, ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, నాయకులు మెట్టుపల్లి కొమురయ్య, చిలువేరు శ్రీనివాసులు, భూసాని మొగిలి, కాగితాల జగన్నాథచారి, కోడూరి సదయ్య, మెట్టుపల్లి కుమారస్వామి, కడమంచి రవి, వార్డు సభ్యులు రంజిత్, కరుణశ్రీ, కిషన్‌కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి: మండలంలోని నాచినపల్లి, తొగర్రాయి, చాపలబండ, మందపల్లి, చలపర్తి, తిమ్మంపేట, దుగ్గొండి, లక్ష్మీపురం, బంధంపల్లి గ్రామాల్లోని చర్చిల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమాల్లో పాస్టర్లు, సర్పంచ్‌లు, దైవజనులు పాల్గొన్నారు.

ఖానాపురం: మండలంలోని వేపచెట్టుతండాలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, అశోక్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, సర్పంచ్ శాఖమూరి చిరంజీవి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని చెన్నారావుపేట, తిమ్మరాయనిపహాడ్, సూర్యపేటతండా, గురిజాల, క్రీస్తునగర్, నంబర్ 1 కాలనీ, తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫాదర్ యాగరెడ్డి, పాస్ట్రేట్ చైర్మన్ రెవరెండ్ సహోదర్, నియోజకవర్గ నాయకులు తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్, వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్ గౌడ్, పాస్ట్రేట్ సెక్రటరీ గోపు శ్రీనివాస్‌రెడ్డి, ట్రెజరర్ బండారి భిక్షపతి, మిషన్ ఇండ్ ఇవాంజలిజమ్ సెక్రటరీ రవీందర్, యూత్ సెక్రటరీ హనోక్ పాల్గొన్నారు.

రాయపర్తి: మండలంలోని రాయపర్తి, కొత్తూరు, పెర్కవేడు, మైలారం తదితర గ్రామాల్లో క్రిస్మస్ కేక్ కట్ చేశారు. రాయపర్తి మన్నాచర్చి, కొత్తూరులోని బిలీవర్స్ ఈస్టర్ చర్చిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తూరులో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. మహబూబ్‌నగర్ చర్చిలో సర్పంచ్ గాదె హేమలత రవీందర్‌రెడ్డి వృద్ధులకు దుప్పట్లు (బ్లాంకెట్స్) పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్ కందికట్ల స్వామి, ఎంపీటీసీ కందికట్ల రాధ రాజయ్య, దొమ్మటి సుభాశ్, కందికట్ల విజయ్‌కుమార్, కందికట్ల సంతోశ్, కందికట్ల యాకయ్య, బీరెల్లి సాంబయ్య, ఎస్.రాజు, రవి, పాస్టర్లు జోసఫ్, యాకోబ్ సామ్యూల్ పాల్గొన్నారు.



దుగ్గొండి: చలపర్తిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు



పర్వతగిరి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు



రాయపర్తి : కొత్తూరులో..



చెన్నారావుపేట : నంబర్ వన్ కాలనీలో..



రాయపర్తి : దుప్పట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్



ఖానాపురం: వేపచెట్టుతండాలో..



నర్సంపేట రూరల్ : ముత్తోజిపేట చర్చిలో..

హామీల అమలుకు ఉద్యమించాలి

దుగ్గొండి: ఎన్నికల సందర్భంగా పాలకులు ఇచ్చిన హామీల అమలుకు ఉద్యమించాలని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి కోరారు. మండలంలోని రేబల్లెలో కత్తి సాంబయ్య, సిరిబొమ్మల లక్ష్మీనారాయణ 34వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమర వీరుల స్థూపం వద్ద రవి నివాళులర్పించారు. అనంతరం మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్ అధ్యక్షతన నిర్వహించిన సభలో రవి మాట్లాడారు. అమరుల త్యాగాల స్ఫూర్తితో కష్టజీవుల కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఓట్లు, సీట్లు తమ లక్ష్యం కాదని ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని సూచించారు. దేశంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయం కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్, నాయకులు గోనె కుమారస్వామి, కన్నం వెంకన్న, మంద రవి, నర్ర ప్రతాప్ నాగెల్లి కొంరయ్య, వంగాల రాగసుధ, బుడిమె సురేందర్, హుస్సేన్, భాస్కర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న గాదగోని రవి

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

కొత్తగూడ: కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి సీతక్క కోడలు కుసుమాంజలి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వేలుబెల్లి గ్రామస్తుడు సుంచ సమ్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.2వేల ఆర్థిక సాయం అందజేశారు. కాలిన గాయాలతో బాధపడుతున్న రజిత విషయం తెలుసుకుని పరామర్శించి రూ.3వేల ఆర్థికసాయం అందించడంతోపాటు మంత్రితో మాట్లాడి వైద్యం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆమె వెంట కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్, నాయకులు ఉన్నారు.

బీరన్న ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం



దుగ్గొండి: మండలంలోని గిర్నిబావిలో బీరన్న ఆలయ నిర్మాణ పనులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆలయ నిర్మాణానికి దేవాదాయ శాఖ నుంచి రూ.50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఆలయ నిర్మాణంలో కురుమ కులస్తులు ఐక్యంగా భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, సర్పంచ్ కూస సమత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్ బుడిగొండ సతీశ్, మట్ట రాజు, కురుమ సంఘం అధ్యక్షుడు బండారి రాజ్‌కుమార్, కులపెద్ద అన్న లింగయ్య, అమ్మ కుమారస్వామి, చీర కట్టయ్య, కోరే రాజేశ్, కొక్కరకొండ ఆంజనేయులు పాల్గొన్నారు.

నేడు మంత్రి సీతక్క పర్యటన

కొత్తగూడ: రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క నేడు (మంగళవారం) మండలంలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. తొలుత గుంజేడు ముసలమ్మ ఆలయంలో పూజలు చేసిన అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

రెగ్యులర్ వైద్యుడి నియామకమెప్పుడో..?

● భాంజీపేట పీహెచ్‌సీ దుస్థితి

నర్సంపేట రూరల్ : భాంజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ వైద్యుడి నియామకమెప్పుడో..? అంటూ రోగులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రిని ఇన్‌చార్జ్ వైద్యులతో నడిపిస్తున్న దుస్థితి నెలకొంది. రెగ్యులర్ వైద్యులు వచ్చి కొద్దిరోజుల్లో విధులు నిర్వహిస్తున్నా వారు డిప్యూటేషన్‌పై వెళ్తున్నారు. ఇన్‌చార్జ్ వైద్యులతోనే సరిపెడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మండలంలోని భాంజీపేట పీహెచ్‌సీని తొమ్మిదేళ్లుగా ఇన్‌చార్జ్ వైద్యులతోనే నడిపిస్తున్నారు. రెగ్యులర్ వైద్యులు ఇక్కడ ఎక్కువ కాలం డ్యూటీ చేసిన దాఖలాల్లేవు. వచ్చిన కొద్ది రోజులకే డిప్యూటేషన్‌పై వెళ్తుండడం పరిపాటిగా మారింది. కొన్ని సందర్భాల్లో పూర్తిస్థాయి వైద్యులుగా కాకుండా సంతకాల వరకే పరిమితమవుతుండడంతో ఆస్పత్రి నిర్వహణ, ఇతరత్రా అంశాలపై తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గతంలో రెగ్యులర్ వైద్యుడు శ్రీనివాస్ ఉండగా విధులకు సరిగా రాకపోవడంతో నాటి కలెక్టర్ వాకాటి కరుణ ఆధ్వర్యంలో డిప్యూటేషన్‌పై పంపించి ఇన్‌చార్జ్ వైద్యులను నియమించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 9 ఏళ్లపాటు ఇన్‌చార్జ్‌లతోనే కాలం వెళ్లదీశారు. 2022లో రెగ్యూలర్ వైద్యుడిగా అరుణ్‌చంద్రను ప్రభుత్వం నియమించగా ఆయన ఆర్నెళ్లు పని చేసి డిప్యూటేషన్‌పై వరంగల్‌లోని ఎంజీఎంకు వెళ్లారు. దీంతో నల్లబెల్లికి చెందిన వైద్యుడు ఆచార్యకు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు అప్పగించారు. ఆయన పూర్తిస్థాయిలో సేవలు అందించలేనని తేల్చిచెప్పడంతో సిబ్బంది జీతాలు, తదితర పనులను మాత్రమే అప్పగించారు. ఆస్పత్రికి వచ్చే రోగులను కింది స్థాయి సిబ్బంది పర్యవేక్షించాల్సి వస్తోంది. అప్పుడప్పుడు పల్లె దవాఖానాల వైద్యులు రోగులను పరిశీలిస్తున్నారు.

మళ్లీ కరోనా.. సీజనల్ వ్యాధుల ప్రభావం..

భాంజీపేట పీహెచ్‌సీ పరిధిలో 21 గ్రామాలున్నాయి. నర్సంపేటలోని 24 వార్డుల్లోనూ ప్రజల ఆరోగ్య పరిస్థితులు పర్యవేక్షించాల్సి బాధ్యత ఈ పీహెచ్‌సీ మీదే ఉంటుంది. ఈ ఆస్పత్రి పరిధిలో 5 సబ్ సెంటర్లు, 9 పల్లె దవాఖనాలు ఉన్నాయి. ఇటీవల వచ్చిన తుపాన్ చలి గ్రామాల్లో తీవ్రంగా పెరిగి సీజనల్ వ్యాధులు ఎక్కువయ్యాయి. దీంతో సదరు గ్రామాల్లో క్యాంపులు సైతం నిర్వహించాల్సి ఉండగా మొక్కుబడిగా ఒకటి, రెండు క్యాంపులు పెట్టి చేతులు దులుపుకున్నారు. ఏఎన్ఎంలు, ఆశవర్కర్లే మందులు ఇస్తున్న దుస్థితి నెలకొంది. మళ్లీ కరోనా విజృంభిస్తున్న పరిస్థితిలో రెగ్యూలర్ వైద్యుడే లేకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు.



30న వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు

న్యూశాయంపేట: హనుమకొండ శాంతి సంఘం ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల స్థాయిలో ఈనెల 30న వ్యాసరచన, వకృత్వ, పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు డాక్టర్ అనీస్ సిద్దీఖీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేయూ బాటనీ డిపార్ట్‌మెంట్ ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లిష్ భాషల్లో ప్రారంభమవుతాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను 7981623668, 9014836198 నంబర్లకు ఫోన్ చేసి అందించాలని సూచించారు.

నర్సింహమూర్తికి డాక్టరేట్

కేయూ క్యాంపస్: కేయూ భౌతిక శాస్త్ర విభాగం పరిశోధకుడు మోర నర్సింహమూర్తికి ప్రొఫెసర్ సీజే శ్రీలత పర్యవేక్షణలో 'స్టడీస్ ఇన్ సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ప్యూర్ అండ్ డోప్డ్ జింక్ ఆక్సైడ్ థిన్ ఫిల్మ్స్' అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య మల్లారెడ్డి తెలిపారు.

అయ్యప్ప ఆలయంలో పడిపూజ



నర్సంపేట: నైవేద్యం తీసుకొస్తున్న దాతలు



నర్సంపేట: మెట్లకు పడిపూజ చేస్తున్న అర్చకులు

నర్సంపేట: పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి ఆలయంలో చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్‌గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజా మహోత్సవం, మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు అర్చకుడు దేవిష్ మిశ్రా, పడిపూజ దాతలు 18 కళశాలపై సోమవారం పూజలు నిర్వహించారు. 108 రకాల పుష్పాలతో అభిషేకం చేశారు. వంగేటి గోవర్దన్ పద్మ, ఇరుకుల్ల శ్రీనివాస్ రజిత, సాయిబాలాజీ ట్రేడర్స్, తమన్న ఎంటర్‌ప్రైజెస్, బండారి సిరివెన్నెల, రాతపల్లి శ్రీకాంత్‌స్వామి, సంతోశ్ శ్వేత, బండారి దామోదర్ విజయలక్ష్మి, మల్యాల మధుకర్‌రావు రజని, మల్యాల సమ్మయ్య, మునుగోటి శ్రీకాంత్ దీప, బూస శంకర్, విజయ్, ఇరుకుల్ల చంద్రప్రకాశ్ సువర్ణ స్వాములు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాధవ శంకర్ మాట్లాడారు. నేటి (మంగళవారం) నుంచి జరిగే మహాకుంభాభిషేకంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, దొడ్డ రవీందర్, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకర్‌రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మినారాయణ, శింగిరికొండ వేణుగోపాల్, పాలకుర్తి శ్రీనివాస్, దొడ్డ వేణు, మల్యాల రాజు, భరత్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



రాయపర్తి : తిర్మలాయపల్లిలో..

తిర్మలాయపల్లిలో..

రాయపర్తి: మండలంలోని తిర్మలాయపల్లిలో అయ్యప్పస్వాములు భక్తిశ్రద్ధలతో మహాపడి పూజ నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో గ్రామం మార్మోగింది. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు గుడి యుగేందర్‌రెడ్డి, గజవెల్లి వేమన్, విష్ణు, తరుణ్, నిమ్మల మహేశ్, చొప్పర గణేశ్, గట్టు మల్లు, చెల్లోజు నాగయ్య, కుక్కల సంపత్, జినుగు భూపాల్‌రెడ్డి, సుదగాని ప్రదీప్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే ప్రశాంత జీవనం

సంగెం: ఆధ్యాత్మికతతోనే ప్రశాంతమైన జీవనం సాగించవచ్చని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ మాసిరెడ్డి శంకర్‌రెడ్డి తెలిపారు. ఆ క్లబ్ దత్తత గ్రామమైన చంద్రయ్యపల్లి లోని భక్తాంజనేయ హనుమాన్ ఆలయం వద్ద సోమవారం హనుమాన్ చాలిసా పారాయణం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో శంకర్‌రెడ్డి మాట్లాడారు. గ్రామంలో బడి, గుడి, గ్రంథాలయం, మహిళలకు కుట్టుశిక్షణ కేంద్రం, స్వర్గరథంతోపాటు మౌళిక సదుపాయాలు కల్పించినట్టు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల రమేశ్, బండి మల్లేశ్, విజయకుమార్, గ్రామ వికాస్ చైర్మన్ మామిడాల సుధాకర్, నర్సింగరావు, కుమారస్వామి, కూసం రాజమౌళి, మాజీ సర్పంచ్ సాంబయ్య, ఊగే రవి, ఉపసర్పంచ్ వేణు, వార్డు సభ్యులు కృష్ణమూర్తి, గణేశ్, సమ్మయ్య, ఓదెలు, రవీందర్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న క్లబ్ గవర్నర్ శంకర్‌రెడ్డి

శ్రీరామ అక్షింతల శోభాయాత్ర

నల్లబెల్లి: మండల కేంద్రంలో రామ మందిర నిర్మాణ తీర్థ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీసీతారామచంద్ర స్వామి అక్షింతలు, సీతారాముల ఉత్సహ విగ్రహాలతో సోమవారం ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రజలకు సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. సీతారామచంద్రస్వామి అక్షింతలను గ్రామగ్రామానికి తీసుకెళ్లడం పట్ల ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో అర్చకులు, ట్రస్టు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

మాజీ ప్రధాని వాజ్‌పేయికి నివాళి



నర్సంపేట: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



వర్ధన్నపేట : నివాళులర్పిస్తున్న కొండేటి శ్రీధర్



గీసుకొండ : నివాళులర్పిస్తున్న నాయకులు



చెన్నారావుపేటలో..

నర్సంపేట: నర్సంపేటలో భారతరత్న అవార్డు గ్రహీత, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ వాజ్‌పేయి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, బూత్ అధ్యక్షులు కోమండ్ల సప్తగిరి, చేను నరేశ్, ఠాకూర్ విజయ్‌సింగ్, యువమోర్చా పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, నాయకులు ఠాకూర్ రవీందర్‌సింగ్, శివసింగ్, రాజేశ్, లక్ష్మినారాయణ, కందికొండ శ్రీనివాస్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట: మండల కేంద్రంలో వాజ్‌పేయి చిత్రపటానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు చీటూరి రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి రాజేశ్వర్‌రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ: బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ కేక్ కట్ చేసి వాజ్‌పాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించగా మాజీ అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, కుసుమ సతీశ్, చీటూరి అశోక్, మల్లాడి తిరుపతిరెడ్డి, బన్న ప్రభాకర్, అల్లం నాగరాజు, రాంబాబు, రాజేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: వాజ్‌పేయి చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించగా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.